జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

ఆది వారం
24.04.2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-59
పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ : గోసుకొండ పృద్విరాజు

aksharavelugudaily@gmail.com
8985893382

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


# అన్ని రంగాల్లో మహిళలకు వివక్ష

**అయినా అన్నిరంగాల్లో దూసుకు పోతున్నారు, మహిళా జర్నలిస్టుల శిక్షణా తరగతుల్లో మంత్రి సబిత**

**మహిళా జర్నలిస్టులకు 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం: మంత్రి సత్యవతి రాథోడ్**

**మహిళా జర్నలిస్టుల మీడియా సెంటర్ ఏర్పాటుపై మహిళా మంత్రుల సానుకూల స్పందన**





తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి ఆధ్వర్యంలో మొదటి రోజు మహిళా జర్నలిస్టుల వర్క్‌షాప్ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టులు



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** మహిళలపై వివక్ష లేని రంగం అంటూ ఏదీ లేదని, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని రాణించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో సగమై నేడు మహిళలు అన్నిరంగాల్లో దూసుకెళ్తున్నారని, అత్యంత క్లిష్టమైన జర్నలిజం రంగంలో రాణించడం గొప్ప విషయమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టుల కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్‌లో మంత్రి సత్యవతి రాథోడ్, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా వర్క్ షాప్ ఏర్పాటు చేసిన అల్లం నారాయణను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ అందరి కోసం ఒక వేదిక ఏర్పాటుకు కృషిచేసిన మీడియా అకాడమీని ప్రశంసిస్తూ మీడియా సెంటర్ ఏర్పాటుకు సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మహిళా జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అందరూ ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. పురుషులతో సమానంగా సంపాదిస్తున్న అంతా కన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతున్న, చేసే పనిని నిబద్ధతతో చేస్తూ రాణిస్తూ ముందుకెళు_న్నారన్నారు. రాజకీయాల్లో వచ్చిన మొదట్లో తనను 'గరిట తిప్పే వాళ్లతో ఏం అవుతుంది' అన్న మాటలను ఛాలెంజ్‌గా తీసుకొని పని చేసినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని, నేడు పునర్నిర్మాణంలో సైతం పాత్ర అమోఘమని కొనియాడారు. రెండు రోజుల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, సీనియర్ పాత్రికేయుల అనుభవాలు తెలుసుకొని, భవిష్యత్‌లో మరింతగా రాణించాలన్నారు. దృష్టికి వచ్చిన పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# నేడు కాశ్మీర్‌లో ప్రధాని మోడీ పర్యటన

**భారీగా తనిఖీలు చేపట్టిన బలగాలు**

**శ్రీనగర్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆదివారం జమ్ము కశ్మీర్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటించనున్నారు. దీంతో జమ్ములోని సంబా జిల్లా పల్లీ గ్రామంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పల్లీ గ్రామం నుంచే గ్రామీణ స్థానిక సంస్థలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటనకు ముందు జమ్ముకశ్మీర్ లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులే లక్ష్యంగా కొన్నిరోజులుగా కొనసాగుతున్న ఉగ్రదాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఐదుగురు సర్పంచ్ లు హత్యకు గురయ్యారు. రేంద్ర మోడీ ప్రధాని అయినప్పటి నుంచి జమ్మూ కశ్మీర్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే అక్కడ 20 సార్లు పర్యటించారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టాలనే ప్రాథమిక లక్ష్యంతో కేంద్రం... 2019 ఆగస్టులో 370 ఆర్టికల్ ను రద్దు చేసింది. జమ్ము కశ్మీర్ కు రాష్ట్ర హోదాను తొలగించి.. జమ్ము కశ్మీర్, లడక్ ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఆ తర్వాత జమ్ములో ప్రధాని మోడీ పర్యటించడం ఇదే తొలిసారి. 2019, 2021లో జమ్ముకశ్మీర్ కు వెళ్లినా.. సరిహద్దుల్లో సైనిక బలగాలతో దీపావళి నిర్వహించుకునేందుకే పరిమితమయ్యారు. ఈసారి మాత్రం స్థానికంగా పర్యటించనున్నారు.

# పాదయాత్రలో అన్ని అబద్దాలే మట్లాడుతున్న బండి

- గెబెల్స్‌ను మించి అసత్యాలు ప్రచారం
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై నోరు విప్పాలి
- రూ.7183కోట్ల బకాయిలు తొక్కిపెట్టిన కేంద్రం
- రూ.1350కోట్ల వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి నిదులకు గండి
- మంత్రి కెటిఆర్ సవాల్‌కు సమాధానం చెప్పే దమ్ముందా
- దమ్ముంటే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నిధులు ఇప్పించాలి
- బిజెపి అంటూ బడా జూటా పార్టీ అంటూ మండిపడ్డ మంత్రి హరీష్



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రలో అన్నీ అసత్యాలే మాట్లాడుతున్నారని, ఆయన గోబెల్స్‌ను మంచిపోయారని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. దమ్ముంటే కేంద్రం నుంచిరావాల్సిన నిధులను ఇప్పించాలన్నారు. 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు నిధులు ఇవ్వాలని చెప్పినా కేంద్రం పెడ చెవిన పెట్టిందని, బీజేపీ అంటే బడా జూటా పార్టీ, బుల్డోజర్ పార్టీ, భాషణ్ జాదా పార్టీ బుట్టచోర్ పార్టీగా మారిందని ఆరోపించారు. టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ స్పష్టంగా లెక్కలు చెప్పి.. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని చెప్పారని అన్నారు. కేటీఆర్ సవాల్‌పై బీజేపీ నేతలు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా.. డొంక తిరుగుడు మాటలు మాట్లాడుతున్నారని, వ్యక్తిగతమైన దాడులకు దిగుతున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థికమంత్రిగా తాను సాధికారికంగా నిధులకు సంబంధించి లెక్కలు విడుదల చేస్తున్నానన్నారు. మనకు హక్కుగా రావాల్సిన రూ.7183కోట్ల బకాయిలు కూడా

2వ

# రాహుల్ సభకు కాంగ్రెస్‌లో నూతనోత్తేజం

- టిఆర్ఎస్ అరాచాకాలను ప్రజలకు తెలియచేస్తాం
- తెలంగాణకు కెసిఆర్ చీడ,పీడ వదిలిస్తాం
- సన్నాహక సమావేశంలో పిసిసి చీఫ్ రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** వరంగల్ సభతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తామని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రైతుసంఘర్షణ సభతో తెలంగాణ ఆత్మగగౌరవాన్ని చాటుతామని అన్నారు. అధికార టిఆర్ఎస్ మెడుల వంచుతామన్నారు. టిఆర్ఎస్ అరాచాకాలను ప్రజలకు తెలియచేసి కెసిఆర్‌ను దోషిగా నిలబెడతామని అన్నారు. వచ్చే నెల 6, 7 తేదీల్లో తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో శనివారం గాంధీభవన్ లో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... వచ్చే నెల 6న వరంగల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘర్షణ సభ జరగనుందని, ఈ సభకు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. రాహుల్ సభతో కాంగ్రెస్ లో నూతనోత్తేజం వస్తుందన్న రేవంత్... సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే 20 ఏళ్ళ వరకు చర్చించుకునేలా వరంగల్ సభను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రైతు సంఘర్షణ సభను ప్రజలు విజయవంతం చేయాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మే 6, 7 తేదీల్లో రాహుల్ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. వరంగల్‌లో బహిరంగ సభలు పెట్టి టీఆర్ఎస్ బలంగానే ఉందంటూ.. ప్రతిసారి నిరూపించుకునే పరిస్థితి సీఎం కేసీఆర్‌దని ఎద్దేవా చేశారు. రైతులు తీవ్రమైన కష్టాల్లో ఉన్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని, ఇప్పుడు వరంగల్ సభ కోసం కూడా అదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. 2002లో వరంగల్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ గర్జన సభ జరిగిందని, ఆ సభకు సోనియా గాంధీ హాజరయ్యారని తెలిపారు. బీసీ గర్జన సభతో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు రాహుల్ సభతో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు పట్టిన చీడ, పీడ కేసీఆర్ అని, కేసీఆర్ నుంచి తెలంగాణకు విముక్తి కల్పించేందుకు కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. ధాన్యం కొనుగోలులో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని రేవంత్ వాపోయారు.

# కెసిఆర్ చేతిలో మోసపోని వర్గమే లేదు

**పాదయాత్రలో మండిపడ్డ షర్మిల**



**భద్రాద్రికొత్తగూడెం, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** సీఎం కేసీఆర్ చేతిలో మోసపోని వర్గం అంటూ లేదని టీఆర్ఎస్ ప్రభుత్వంపై వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఒక్క రైతుబంధు ఇచ్చేస్తే రైతులు కోటీశ్వరులు అయినట్లా అని ప్రశ్నించారు. శనివారం అశ్వాపురం మండలం, గొంధిగూడెం గ్రామంలో రైతు గోస ధర్నాలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇన్పుట్ సబ్సిడీ లేదు..విత్తనాలపై సబ్సిడీ లేదు..కనీసం బోర్లు వేసుకునేందుకు సహాయం కూడా లేదని విమర్శించారు. ఎకరాకు రూ. 25 వేలు సహాయం అందించే పథకాలను పక్కన పెట్టి.. రూ. 5 వేలు ఇస్తే సరిపోతుందా? అని నిలదీశారు. కౌలురైతు అసలు ముఖ్యమంత్రికి కనపడటం లేదన్నారు. పంట నష్టం జరిగితే కనీసం నష్ట పరిహారం ఇచ్చే దిక్కు కూడా లేదన్నారు. రైతులు కోటీశ్వరులు అయితే ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటారన్నారు. సీఎం కేసీఆర్ మళ్ళీ గారడీ మాటలతో.. దొంగ హామీలతో ప్రజల ముందుకు వస్తారని, దళిత బంధుతో పాటు ఎస్సీ బంధు, బీసీ బంధని దొంగా హామీలు చెప్పేందుకు రెడీగా ఉన్నారన్నారు. ఈ సారైనా ప్రజలు సీఎం కేసీఆర్ మాయలో పడొద్దని సూచించారు. 'నేను వైఎస్సార్ బిడ్డను.. తెలంగాణ పక్షాన పోరాటం కోసం... నిలబడటం కోసం పార్టీ పెట్టానని షర్మిల వ్యాఖ్యానించారు.

# విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

**పాదయాత్రలో ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఇందిరాశోభన్**




**రంగారెడ్డి, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో ఎంత విధ్వంసం జరిగిందో..ఏడేళ్ల ప్రత్యేక రాష్ట్రంలోనూ అంతే విధ్వంసం జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఇందిరాశోభన్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక కూడా హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపు లేదని చెప్పారు. దీనితో వర్షాకాలం హైదరాబాద్ కు వరద ముప్పు తప్పడం లేదని అన్నారు. శనివారం ఉదయం 10గంటలకు ఏడో రోజు పాదయాత్రలో భాగంగా ఎల్ బీ నగర్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి స్థానిక కాలనీల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హయత్ నగర్ లో ఉన్న

2వ

# రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు

- ప్రధాని మోడీ,కేంద్రాన్ని తిట్టడమే పని
- ప్రతిపక్షపార్టీలు, ప్రజాసంఘాలు, సోషల్ మీడియాపై నిర్బంధం
- సాయిగణెశిశ్ మృతికి కారణమైన వారిపై మాత్రం కేసు లేదు
- ధాన్యం సేకరణపై బహిరంగ చర్చకు సిద్దమా
- ప్రగతి భవన్‌లె తెలంగాణ ప్రజాభవన్‌గా మారుస్తాం
- ఎంఎంటిఎస్ విస్తరణకు మోకాలడ్డుతున్న కెసిఆర్
- మీడియా సమావేశంలో మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో కక్షపూరితమైన రాజకీయం నడుస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, సోషల్ మీడియా పై నిర్బంధం పెరిగి పోయిందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రుల వేధింపులు విపరీతంగా పెరిగాయని ఆయన ఆరోపించారు. మరోసారి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి టీఆర్ఎస్ ఎమ్మెల్యే, మంత్రులపై విమర్శలు గుప్పించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..రైస్, లిక్కర్, మైన్స్, సాండ్, ల్యాండ్ మాఫియా విచ్చలవిడిగా సాగుతోందని, మళ్ళీ గెలుస్తామో లేదో.. ఉన్నప్పుడు దోచుకుందామని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రయత్నం చేస్తారన్నారన్నారు. ఖమ్మం బీజేపీ

2వ

# త్వరలో రేషన్ షాపుల డిజిటలైజేషన్ : గంగుల



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17,500 ల రేషన్ షాపుల్ని డిజిటలీకరించే పక్రియకు రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. దీనికి సంబందించి సివిల్ సప్లైస్, లీగల్ మెట్రాలజీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, సర్వీస్ ప్రొవైడర్లతో మంత్రి గంగుల శనివారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ పాస్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషిన్ల అనుసందానం, వాటి స్టాంపింగ్ పక్రియ సజావుగా సాగేలా అన్ని డిపార్మెంట్లు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలన్నారు. వినియోగదారులకు, రేషన్ సరుకులు తీసుకునే 2కోట్ల 87లక్షల మందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా, లబ్ధీ చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెలలోనే జీహెచ్ఎంసీ పరిధిలోని 1545 షాపులను అనుసందానించే పక్రియ పూర్తి చేస్తారని తెలిపారు, రాష్ట్రవ్యాప్తంగా విడుతల వారీగా జూన్ నెలాఖరు కల్లా అనుసందానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ డీఎల్ఎమ్, హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్ అసిస్టెంట్ కంట్రోలర్లు, సీజీజీ డైరెక్టర్, పౌరసరఫరాల అధికారులు, విజన్ టెక్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ధర్మ దండాయుధపాణి జస్టిస్ రమణ !



ధర్మో రక్షతి రక్షితః అని ఆర్యోక్తి. ధర్మాన్ని మనం కాపాడుకుంటేనే ధర్మం మనలను కాపాడుతుంది. ఇప్పుడది అక్షరాలా నిజమనిమన తెలుగుతేజం నిరూపిస్తున్నారు. కొందరు పదవులకు వన్నె తెస్తారు. పదవిని గౌరవంగా భావిస్తారు. తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిం చేందుకు కృషి చేస్తారు. తాము కోరుకున్న మేరకు సమాజంలో మంచి కోసం కృషిచేస్తారు. తమకున్న పరిధి మేరకు.. బాధ్యతలను సక్రమంగా నిర్వహి స్తున్నామా లేదా అని ఆత్మపరిశీలన చేస్తుంటారు. అలా చేసుకున్న వారే సమాజంలో మంచిపేరు సంపాది స్తారు. సమాజంలో ప్రజల కోసం తాపత్రయపడుతారు. ఏ రంగంలో ఉన్నా ఇలా కొందరే తమ విద్యుక్త ధర్మం కోసం పాడుపడతారు. అలాంటి వారిలో తెలుగుబిడ్డ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ముందు వరసలో ఉంటారు.ఆయన బాధ్యతలు చేపట్టి ఏడాది అవుతోంది. 2021 ఏప్రిల్ 24న భారత ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జస్టిస్ రమణ ఎన్నో కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఎన్నో కీలక తీర్పులను ఇచ్చారు. గతంలో ఉన్న ఎన్నో అడ్డంకులను అధిగమించారు. ఈ సమయంలో ఆయన చీఫ్ జస్టిస్‌గా ఆ పదవికి వన్నె తెచ్చారు. తన తీర్పుల ద్వారా ప్రజలకు అండగా నిలిచారు. కోర్టులు తమకు అండగా ఉంటాయన్న భరోసా ప్రజల్లో కల్పించారు. జస్టిస్ కోకా సుబ్బారావు తరవాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తెలుగు వ్యక్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ గుర్తింపు పొందారు. మధ్యతరగతి వ్యవసాయకుటుంబంలో పుట్టి తెలుగు మాధ్యమంలో చదువుకొని అత్యున్నత స్థాయికి ఎదిగిన ఆయన- ఎప్పుడూ తన మూలాలను మరవలేదు. అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డులను అందుకున్న తెలుగువారిని సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి హోదాలో తన పుట్టిన ఊరు వెళ్ళి ఆత్మీయులను ఆప్యాయంగా పలకరించి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కోర్టుల్లో జడ్జిల సంఖ్యను పెంచడం మొదలు..పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. హైదారాబాద్‌లో ఆర్బిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కూడా రమణగారి చలవే. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే.. న్యాయవ్యవస్థలో ఖాళీలు నింపేందుకు కీలక చర్యలను జస్టిస్ రమణ ప్రారంభించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి.. సుప్రీంకోర్టులో ఉన్న 9 ఖాళీలను గత ఆగస్టులోనే పూరింపజేశారు. ఆ ఖాళీల్లో నియమితులైన న్యాయమూర్తుల్లో ముగ్గురు మహిళలు ఉండడం గమనార్హం. అలాగే నిరుడు హైకోర్టులకు 192 మంది న్యాయమూర్తులను జస్టిస్ రమణ నేతృత్వంలోని కొలీజియం సూచించగా, వారిలో 126మందిని నియమించారు. వీరిలో 20 శాతం మహిళలే. జస్టిస్ రమణ హయాంలో పది హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులను నియమించారు. తెలంగాణ హైకోర్టు బెంచ్‌లో న్యాయ మూర్తుల సంఖ్యను 24 నుంచి 42కు పెంచారు. ఇది ఓ రకంగా పట్టుబట్టి సాధించి న విజయంగానే చెప్పుకోవాలి. భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలోనే విశిష్ఠ ముద్ర వేశారు. ఈ పన్నెండు నెలల కాలంలో కరోనా మహమ్మారి విసిరిన సవాళ్లను ఎదుర్కొంటూనే న్యాయవ్యవస్థను సమర్థంగా ముందుకు నడిపిస్తూ ప్రజల్లో దానిపై అపార నమ్మకాన్ని పెంపొందించారు. సీబీఐ డైరెక్టర్ నియామకంపై ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సమావేశంలో ప్రకాశ్ సింగ్ కేసులో తీర్పును ప్రస్తావించడం ద్వారా చట్టబద్ధ పాలనకు తానిచ్చే ప్రాధాన్యం ఏమిటో చెప్పకనే చెప్పారు. ఏడాది కాలంగా దాదాపు విచారణలన్నీ వీడియో కాన్ఫరెన్సుల ద్వారానే సాగినప్పటికీ ఆ లోటును జస్టిస్ ఎన్.వి. రమణ కనిపించనీయలేదు. కేసుల విచారణలను పరుగులు పెట్టించిన ఆయన, న్యాయమూర్తుల నియామ కాల్లోనూ చాలా చురుగ్గా వ్యవహరించారు. బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే.. మథుర జైలులో

అనారోగ్యంతో మగ్గుతున్న జర్నలిస్టు సిద్దిఖీని ఢిల్లీలోని ఆసుపత్రికి తరలించాలని ఆదేశించడం నుంచి.. తాజాగా జహంగీర్ పురిలో ఇళ్లను, దుకాణాలను బుల్‌డోజర్లతో ధ్వంసం చేయకుండా నిలిపివేయడం, లఖీంపూర్ ఖేరీలో 8 మంది రైతుల మరణానికి కారకుడైన కేంద్ర మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా బెయిల్ రద్దు చేయడం వరకూ ఇచ్చిన తీర్పులన్నీ సామాన్యులకు అండగా నిలిచినవే. గత ఏడాది కాలంలో చరిత్రాత్మక తీర్పులతో న్యాయవ్యవస్థ గౌరవం ఇనుమడించేలా చేశారు. అన్నింటికి మించి బ్రిటిష్ వలస పాలకులు ఉపయోగించిన రాజద్రోహ చట్టాన్ని ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఏమిటని కేంద్రాన్ని ప్రశ్నించి నోటీసులు జారీ చేశారు. రాజకీయ ప్రత్యర్థులపై నిఘా వేసేందుకు ఉపయోగించిన పెగాసస్ స్పైవేర్‌పై విచారణ కమిటీని నియమించారు. నేరచరితులైన ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ వేగంగా జరగాలని ఆదేశించిన జస్టిస్ రమణ.. ప్రజా ప్రతినిధులపై కేసుల ఉపసంహరణకు హైకోర్టు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. బెయిల్ ఆదేశాలు వేగంగా జైళ్లకు చేరేందుకు ఫాస్టర్ అనే వినూత్న వ్యవస్థను ఆయన ఏర్పరిచారు. బెయిల్ ప్రకటించిన వెంటనే సమాచారం లేదా ఆదేశాలుచేరేలా చేశారు. కాలయాపనతో ఇంకా వారినిజైళ్లలో మగ్గేలా చేయడం సరికాదని భావించారు. మౌలిక వసతుల కల్పనకోసం నేషనల్ జ్యుడీషియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీ పేరుతో స్వయం ప్రతిపత్తి సంస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ముసాయిదాను అందించారు.ప్రజలకు న్యాయ సేవలు త్వరితంగా అందా లన్న ఆకాంక్ష సీజేఐ ఎన్.వి.రమణలో బలంగా కనిపిస్తుంది. అందుకే మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ప్రధాన న్యాయమూర్తిగా ప్రభుత్వాలను ప్రశ్నించడంలో ఆయన ఎప్పుడూ ఓ అడుగు ముందే ఉంటున్నారు. పార్లమెంటు పనితీరుపైనా నిశిత అభిప్రాయాలు చెప్పడానికి జస్టిస్ రమణ వెనకాడలేదు. సరైన చర్చలు లేకుండానే చట్టసభల్లో బిల్లులకు ఆమోదం లభిస్తోందని, దానివల్ల చట్టం ఆమోదించిన వారికే అందులో ఏముందో తెలియని పరిస్థితి ఉందని, దీంతోసమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. వ్యవస్థను సామాన్యుడి చెంతకు తీసుకెళ్ళి వారిలో ప్రబలమైన నమ్మకాన్ని కల్పించడానికి కృషి చేస్తున్నా తీరు అభినందనీయం. జస్టిస్ రమణ తెలుగు వాడు కావడం, అత్యున్నత న్యాయపీఠంపై ఉండి ప్రజలకు న్యాయం దక్కాలన్న తపన కలిగి ఉండడం ప్రజలు చేసుకున్న అదృష్టం.

**పృధ్విరాజ్ గోసుకొండ**
ఎడిటర్

# నిలకడగా అనూష ఆరోగ్యం

**అజర్‌ను కోర్టులో ప్రవేశ పెట్టనున్న పోలీసులు**

**జులాయిగా తిరిగే వాడుగా గుర్తింపు**

**వరంగల్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** హనుమకొండలో విద్యార్థిని అనూషపై ప్రేమోన్మాది మహ్మద్ అజహర్ దాడి చేసిన ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె ఎంజీఎం ఆర్ఐసీయూలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడు అజహర్‌ను అరెస్టు చేసిన పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. అతడో జులాయి. యువతి చనువుగా ఫోన్లో మాట్లాడితే దాన్నే ప్రేమగా ఊహించుకున్నాడు. ఒకానొక రోజు ప్రేమిస్తున్నానంటూ మేసేజ్ ద్వారా ప్రపోజ్ చేస్తే.. అప్పటి నుంచి అతడిని ఆమె దూరం పెట్టింది. దీంతో అతడు ఉన్మాదంతో రగిలిపోయాడు. పథకం ప్రకారం యువతి ఇంటికి వెళ్లి ఆమె గొంతు కోశాడు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఈ దారుణం జరిగింది. తీవ్ర గాయం కావడంతో ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. సుబేదారి సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లికి చెందిన కుటుంబం 15 ఏళ్ల క్రితం బతుకుదెరువు కోసం కరీంనగర్ వెళ్లింది. ఆయన కుమార్తె(23) ఎంసీఏ చివరి సంవత్సరం చదువుతోంది. ఇటీవలే ఆ కుటుంబం, హనుమకొండకు మకాం మార్చింది. గాంధీనగర్‌లో ఓ అద్దె ఇంట్లో ఉంటోంది. తండ్రి వెల్డింగ్ షాపులో పనిచేస్తుండగా, తల్లి కూలీ పనిచేస్తోంది. యువతి ఎంసీఏ చేస్తూనే పోటీపరీక్షల కోసం హైదరాబాద్‌లో ఉంటూ ఓ కేంద్రంలో శిక్షణ తీసుకుంటోంది. వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన మహ్మద్ అజహర్(24) ఐటీఐ పూర్తి చేసి, రెండేళ్లుగా జులాయిగా తిరుగుతున్నాడు. ఏడాదిక్రితం మొండ్రాయిలో ఓ పెళ్లిలో యువతిని చూసి పరిచయం చేసుకున్నాడు. అతడిది తమ అమ్మమ్మ ఊరే కావడంతో అప్పుడప్పుడు ఫోన్లో మాట్లాడేది. యువతితో ఈ పరిచయాన్ని అజహర్ ప్రేమగా ఊహించుకున్నాడు. ఫోన్ చేయడంతో పాటు ప్రేమిస్తున్నానంటూ మెసేజ్‌లూ పెట్టేవాడు. దీంతో ఆమె అజహర్‌ను దూరం పెట్టింది. ఇది జీర్ణించుకోలేని అజహర్ ఫోన్ చేసి ఆమెను వేధించసాగాడు. తాను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నానని, మెసెజ్‌లు పెట్టి, ఫోన్ చేసి తనను ఇబ్బంది పెట్టవద్దని ఆమె ప్రాధేయపడింది. దీంతో అతడు యువతిపై కక్ష పెంచుకొని చంపేయాలని నిర్ణయించుకున్నాడు. గురువారం హైదరాబాద్ నుంచి యువతి ఇంటికి తిరిగొచ్చింది. ఇది తెలిసి.. పథకం ప్రకారం జేబులో కత్తి పెట్టుకొని శుక్రవారం ఉదయం 10 గంటలకు యువతి ఇంట్లోకి ప్రవేశించాడు. ఎందుకొచ్చావంటూ నిలదీసిన ఆమెతో గొడవ పెట్టుకున్నాడు. ఈ క్రమంలో వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోసి పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారొచ్చారు. 108లో ఆమెను ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెను ఎమర్జెన్సీ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

# అనాథపిల్లలకు మనమంతా అండగా నిలవాలి

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**మహబూబాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** అనాథ పిల్లలు అంటే ఎవరూ లేని వారు కాదని, వాళ్లకి మేము న్నామని భరోసా కల్పించడం మనందరి బాధ్యత అని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే అనాథ పిల్లల కోసం ఒక సమగ్ర పకడ్బంది చట్టాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నదని చెప్పారు. ఇప్పటికే అనాథల చట్టం కోసం కేబినెట్ సబ్ కమిటీ పలు సమావేశాలు నిర్వహించి ఓ నిర్ణయానికి వచ్చిందని, సీఎం కేసీఆర్ ఆమోదం తర్వాత అది ఒక సమగ్ర చట్టం రూపు దిద్దుకుంటుందని మంత్రి చెప్పారు.మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు కేంద్రంలోని సెయింట్ పాల్స్ స్కూల్ లో అనాథ పిల్లలతో మంత్రి కొంత సమయం గడిపారు. కొద్దిసేపు వారితో మాట్లాడారు. వారి మంచి చెడులు తెలుసుకున్నారు. వాళ్ళ ఊళ్ళో వాళ్ళు అనాధ అయిన తీరు... వాళ్ల ప్రస్తుతం ఆశ్రమంలో ఎలా ఉన్నారు? వారి స్థితిగతులు ఏంటి? వారికి అందుతున్న వసతులు ఏంటి? వంటి విషయాలపై ఆరా తీశారు. కుశల ప్రశ్నలు వేశారు. అలాగే వారి చదువులు, వస్తున్న మార్కులు, భవిష్యత్ లక్ష్యాలు వంటి అనేక అంశాలను వారి ముందు ప్రస్తావించారు. వారితో కలిసి టీ తాగారు. స్నాక్స్ తిన్నారు. వారి అభిరుచులు అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెళ్లపోతుండగా క్రమశిక్షణతో నిలబడి, టాటా చెప్పి, ఆ పిల్లలు అత్యంత ఆత్మీయ వీడ్కోలు పలికారు

# పాదయాత్రలో అన్ని అబద్ధాలే మట్లాడుతున్న బండి

(మొదటి పేజీ తరువాయి..)తొక్కిపెట్టారనీ, ఎన్నిసార్లు కేంద్ర ఆర్థికమంత్రికి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఇవ్వాల్సిన రూ.1350కోట్లు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తు చేశారు. తప్పుగా ఏపీకి కేంద్రం రూ.454 కోట్లు 2014లో విడుదల చేసిన మొత్తం తెలంగాణకు ఇంకా రావడం లేదని, దమ్ముంటే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బకాయిలు ఇప్పించాలని సవాల్ విసిరారు. హక్కుగా రావాల్సిన బకాయిలకే గతి లేదని, వేరే నిధుల గురించి బీజేపీ నేతలు మాట్లాడుతు న్నారని విమర్శించారు. కాకి కబుర్లు చాలించి.. తెలంగాణకు రూ.3లక్షల కోట్లు కేంద్రం ఇచ్చిందని బీజేపీ జూటా ప్రచారం చేసుకోంటుందని మండిపడ్డారు. పల్లెలకు కేంద్రం నేరుగా నిధులు ఇస్తే.. తెలంగాణ పల్లెలాగా వేరే రాష్ట్రాల ప్లలెలు ఎందుకు లేవని ప్రశ్నించారు. బండి సంజయ్ రాయ్‌చూర్ వెళ్లి చూసొద్దామా? అక్కడ పరిస్థితి అంటూ సవాల్ విసిరారు. అక్కడ పల్లెల పరిస్థితి, బీజేపీ నేతలవి జూటా బోగస్ మాటలే అన్నారు. సంజయ్‌కి పాదయాత్రలో రాయ్‌చూర్ రైతులు తెలంగాణ పథకాలు తమకు కర్ణాటక బీజేపీ సీఎంతో ఇప్పించాలని వినతి ఇచ్చారన్నారు. అన్నీ నిధులు పంచాయతీలకు కేంద్రమే.. ఇస్తుంటే తెలంగాణలాగా గ్రామాల్లో ట్రాక్టర్లు, డంప్ యార్డులు వైకుంఠ ధామాలు వేరే రాష్ట్రాల్లో ఎందుకు లేవని ప్రశ్నించారు. పల్లె ప్రగతి పట్టణ ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు బండి సంజయ్‌కు కనిపించడం లేదని బొంకుతున్నాడని ధ్వజమెత్తారు. పల్లె ప్రగతితో గ్రామాల్లో మలేరియా కేసులు తగ్గాయని కేంద్రమే అవార్డు ఇచ్చిందని మంత్రి హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇది సంజయ్‌కి కనిపించడం లేదా? అన్నారు. కేంద్రం సెస్‌ల రూపంలో రాష్ట్రాల ఆదాయాలకు గండి కొడుతోందని, పన్నుల్లో 41శాతం వాటా రావాల్సి ఉన్నా సెస్‌ల పుణ్యమాని 25 శాతానికి మించడం లేదన్నారు. రాష్ట్రాలను బలహీన పరిచే కుట్రకు కేంద్రం తెరలేపిందని, 11 శాతం ఆదాయాన్ని సెస్‌ల రూపంలో కేంద్రం వసూలు చేస్తోందని ఆరోపించారు. మాటలు ఎక్కువ పని తక్కువ చేసే పార్టీ అనీ, ఎందరో ఆర్థిక వేత్తలు మోదీ దగ్గర పని చేయలేక మధ్యలోనే మానేశారని, అరవింద్ సుబ్రహ్మణ్యం, అరవింద్ పనగరియా, ఉర్జిత్ పటేల్ పదవీ కాలానికి ముందే రాజీనామా చేశారన్నారు. ఆసరా పెన్షన్లు తెలంగాణ తరహాలో మరే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇస్తున్నారా? రూ.3వేల పెన్షన్ తెలంగాణలో తప్ప ఎక్కడైనా ఇస్తున్నారా? ఆసరా పెన్షన్లలో తెలంగాణకు కేంద్రం ఇప్పటి వరకు ఇచ్చింది 3శాతం లోపేనని.. బీజేపీ నేతలు ఆసరాపై బోగస్ మాటలు మానాలని హితవు పలికారు. సంజయ్‌కి ఏ సబ్జెక్టుపై అవగాహన లేనట్టు కనిపిస్తోందని, రాజోళి బండ ప్రాజెక్టుపై బండి సంజయ్ మాట్లాడుతున్న తీరును చూసి నడిగడ్డ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. డీకే అరుణ ఆర్‌డీఎస్‌కు అన్యాయం చేస్తే సీఎం కేసీఆర్ న్యాయం చేశారన్నారు. డీకే అరుణను ఆర్‌డీఎస్ అరుణగా పిలవాలని సంజయ్ పిలుపునివ్వడం జోక్ ఆఫ్ ది మిలీనియంగా మంత్రి పేర్కొన్నారు. సంజయ్‌కి, కిషన్‌రెడ్డికి దమ్ముంటే తెలంగాణకు జాతీయ ప్రాజెక్టు తేవాలని, కెన్ బట్వా, అప్పర్ భద్రలకు జాతీయ హోదా ఇచ్చినప్పుడు.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకివ్వరని ప్రశ్నించారు. బీజేపీ నేతలకు తిట్ల పురాణం తప్ప మా నిజాలు జీర్ణం కావని, సుందిళ్ళను పదినెలల్లోనే పూర్తి చేసి.. 55వేల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత మాదన్నారు. డీకే అరుణ మంత్రిగా పాలమూరు సాగునీళ్ల కోసం ఏం చేయలేక పోయారని, గద్వాల ప్రభుత్వ దవాఖానల్లో సౌకర్యాలు లేవని బీజేపీ సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. గద్వాలకు మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ఐసీయూ డయాలసిస్ సెంటర్ గద్వాలకు కేటాయించినట్లు చెప్పారు. ఈ వాస్తవాలు డీకే అరుణకు తెలియవా? మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. పెట్రోల్ ఉత్పత్తులపై నాలుగు రకాల సుంకాలు కేంద్రం విధిస్తోందని, యూపీఏ హయాంలో కన్నా పెట్రో ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెరిగాయని హరీశ్‌రావు ఆరోపించారు. గత సంవత్సరం కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై రూ.4లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుందన్నారు. తెలంగాణ ది సంక్షేమ ప్రభుత్వమని, కేంద్రానిది సతాయించే ప్రభుత్వమని మండిపడ్డారు. గ్యాస్ సిలిండర్ రేటును రూ.400 నుంచి రూ.1000కి పెంచలేదని చెప్పగలరా?.. తాను ముక్కు నేలకు రాస్తానన్నారు. సబ్సిడీని రూ.40కి తగ్గించారని, సిలిండర్ రేటు పెరగడంతో మళ్లీ కట్టెల పొయ్యి వైపు జనం చూస్తున్నారని, మేం అడవులను పెంచుతుంటే కేంద్రం విధానాలు అడవులను నరకమంటున్నాయని ఆరోపించారు. 15లక్షల ఉద్యోగ ఖాళీలు కేంద్రంలో ఉన్నాయని, వాటిని ఎందుకు భర్తీ చేయరని ప్రశ్నించారు. బండి సంజయ్ వీటన్నింటికి సమాధానం చెప్పి పాదయాత్ర కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేతల మాటలు ఉద్యమం సందర్భంలో సమైక్యాంధ్ర నేతలు మాట్లాతున్నారని, ఇకనైనా బీజేపీ నేతలు నిజాయతీగా మాట్లాడాలని హరీశ్‌రావు హితవు పలికారు.

# విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)అనేక సంక్షేమ హాస్టళ్లను సందర్శించి, అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఆప్ నేత ఇందిరాశోభన్ మీడియాతో మాట్లాడారు. అత్యంత దయనీయంగా ఉన్న హాస్టళ్లల్లో విద్యార్థులు చదువుకునే పరిస్థితులు లేవని, ఒక్క మూత్రశాల గదికి తలుపులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు చదువుకునే సంక్షేమ హాస్టళ్లను ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హయత్ నగర్ లో ఉన్న బాలికల వసతి గృహంలో కనీస వసతులు కూడా లేవని, ఆడ పిల్లలు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాల కారణంగా విద్యలో మన రాష్ట్రం దేశంలో చివరి స్థానంలో ఉందని వాపోయారు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం విద్య కోసం తీసుకుంటున్న చర్యలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కు ఓటేసి పాపానికి అన్ని వర్గాల ప్రజలను వంచించారని విమర్శించారు. ముఖ్యంగా ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ ప్రజలను కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షన్నర కోట్లను ఖర్చు పెట్టిన కెసీఆర్ ప్రభుత్వం, దక్షిణ తెలంగాణకు తాగు, సాగునీటిని అందించే దాదాపు 11 లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేవలం తమకు పెద్దగా కమీషన్లు రావనే ఉద్దేశంతోనే పట్టించుకోలేదని ఆరోపించారు. అవినీతి, అనేక అక్రమాలకు రాష్ట్రం అడ్డాగా మారిందని విమర్శించారు. రాష్ట్ర ఆకాంక్షలకు విరుద్ధంగా పరిపాలన కొనసాగించిన కేసీఆర్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణలో అవినీతి రాజకీయాలను ప్రక్షాళన చేయాలంటే కేవలం ఆమ్ ఆద్మీ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న సమస్యల పరిస్కారం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని ప్రకటించారు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి, ఆమ్ ఆద్మీ పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున నాయకులు, యువకులు, విద్యావేత్తలు, మేధావులు ఆసక్తి చూపుతున్నట్టు చెప్పారు. ఎల్ బీ నగర్ నియోజకవర్గంలోని సుష్మ థియేటర్ నుంచి మొదలైన పాదయాత్ర ఆ తర్వాత సంపూర్ణ థియేటర్ రోడ్, కమలా నగర్, రాజప్ప నగర్, శారదా నగర్, భాగ్యలత రోడ్డు, హైకోర్టు కాలనీ, హయత్ నగర్ పాత రోడ్డు, అంబేద్కర్ విగ్రహం హయత్‌నగర్ బస్టాండ్, ఆటో నగర్ ప్రధాన రహదారి వరకు 16 కిలోమీటర్లు కొనసాగింది. ఏడో రోజు పాదయాత్రలో ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల ప్రజలు చూపించిన ఆదరణకు ఆప్ నేత ఇందిరాశోభన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ పాదయాత్రలో ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి..)కార్యకర్తపై 16 కేసులు పెట్టారు. మూడు సార్లు జైలుకి పంపించారు. పోలీసుల వేధింపులు నిత్య కృత్యం అయ్యాయని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. నాలుగో తేదీ తన పెళ్లి ఉందని.పెళ్లి పనులు చేసుకుంటున్నానని చెప్పినా పోలీసులు వినలేదని, దీంతో పోలీస్ స్టేషన్ ముందు విషం తీసుకున్నారన్నారు. తన ఆత్మహత్యకు కారణం మీడియా ముందు తెలిపినా.. కేసు నమోదు చేయలేదని ఆయన ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న సాయి గణెళిష్ పై కేసు పెట్టారు? కానీ కారణం అయిన వారి పై కేసు పెట్టలేదని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ తెరాస నేతలు పబ్బం గడుపుతున్నారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో తెరాస నేతల ఆగడాలు పెరిగిపోయాయని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిందో.. రాష్ట్ర సర్కారు ఎంత ఖర్చు చేసిందో చర్చకు సిద్ధమా అంటూ కేంద్ర మంత్రి సవాల్ విసిరారు. ఇప్పుడు ప్రగతిభవన్ కల్వకుంట్ల ప్రగతిభవన్‌గా ఉందని.. దానిని భవిష్యత్‌లో తెలంగాణ ప్రజాభవన్‌గా మారుస్తామని కిషన్ రెడ్డి అన్నారు. తెరాస నాయకులు ఆందోళన చేస్తే లేని ఇబ్బంది.. భాజపా కార్యకర్తలు చేస్తే ఎందుకు వేస్తోందని ప్రశ్నించారు. సాయి గణెళిష్ ఓ సాధారణ కారు డ్రైవరని.. తన అమ్మమ్మ వద్ద ఉంటారని, నెలలో 15 రోజులు భాజపా కోసం పనిచేస్తారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. పోలీసులు సాయి గణెళిష్‌పై 16 కేసులు పెట్టారని.. 3 సార్లు జైలుకు పంపించి రౌడీషీట్ తెరిచి వేధించారని ఆయన తెలిపారు. ఖమ్మంలో కేటీఆర్ పర్యటన ఉంటే మూడ్రోజుల ముందే సాయి గణెళిష్‌ను పోలీసులు పీఎస్‌లో నిర్బంధించారన్నారు. పెళ్లి ఉందన్నా వినకుండా సాయి గణెళిష్‌ను పోలీసులు వదలలేదని.. దీంతో మనస్తాపం చెంది పోలీస్ స్టేషన్ ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెరాస నేత వేధింపులకు ఖమ్మంలో ఓ కుటుంబ మంతా ఆత్మహత్య చేసుకుందని విమర్శించారు. మెదక్, కామారెడ్డిలోనూ తెరాస ఆగడాలకు వ్యక్తులు బలి అయ్యారన్నారు. ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేసే వారిపై రాష్ట్ర సర్కారు దౌర్జన్యాలు చేస్తోందని మండిపడ్డారు. 'తెరాస నేతలు ప్రధాని దిష్టిబొమ్మను తగలబెడతారు.. అదే మేము చేస్తే నిర్బంధిస్తారా? అంటూ ప్రశ్నించారు. కేంద్రంపై తెరాస నేతలు రోజూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని' దుయ్యబట్టారు. కేంద్రంపై తెరాస నేతలు రోజూ బురద జల్లుతున్నారన్నారు. తెరాస ప్రభుత్వం అభివృద్ధి కోసం గజ్వేల్, సిరిసిల్లకు ఎంతిచ్చారు.. దుబ్బాకకు ఎంతిచ్చారని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. పేద ప్రజలకు ఉచితంగా బియ్యం ఇస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రజలకు వైద్యం కోసం ఆస్పత్రులు ఏర్పాటు చేశామని, జాతీయ రహదారులు వేశామన్న కేంద్ర మంత్రి.. రాష్ట్రంపై ఏ విధంగా వివక్ష చూపెట్టామో చెప్పాలని తెరాస నేతలను ప్రశ్నించారు. రోడ్ల శంకుస్థాపనకు రాష్ట్ర ప్రభుత్వాన్ని గత కొన్ని నెలలుగా అడుగుతున్నామని.. వారి ఆలస్యం వల్లే ఈ నెల 29న ఆ కార్యక్రమం చేపట్టనున్నామని ఆయన తెలిపారు. ఎంఎంటీఎస్ ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిధులు ఇవ్వాలని అడిగితే ఇప్పటివరకు అతీగతి లేదన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ ఏర్పాటు చేస్తామంటే రాష్ట్ర సర్కారు ముందుకు రావడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అభద్రతాభావంతో ఉందని ఆయన విమర్శలు గుప్పించారు. భాజపా, నరేంద్ర మోదీని ఏ విధంగా తిట్టాలనే కేసీఆర్ కుటుంబం ఆలోచిస్తోందని మండిపడ్డారు. వ్యవసాయ మోటార్ల వద్ద మీటర్లు చెప్పాలని ఎవరూ అనలేదన్నారు. అది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉందన్నారు. గత 8 సంవత్సరాలుగా ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిందో.. రాష్ట్ర సర్కారు ఎంత ఖర్చు చేసిందో చర్చకు సిద్ధమా అంటూ కేంద్ర మంత్రి సవాల్? విసిరారు. ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్ర సర్కారు 20 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందన్నారు. భాజపా సర్కారు దేశానికంతటికీ ఒకే పాలసీని తీసుకొచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్ని స్తోందన్నారు. ధాన్యం కొనుగోలు ఒప్పందంపై సంతకం పెట్టింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. మెడపై కత్తి పెడితే సంతకం పెట్టామని అంటున్నారని.. అసలు వారి మెడపై వేలు కూడా పెట్టలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం రైతుల నుంచి చివరి గింజవరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల్లో లేని సమస్య ఒక్క తెలంగాణలో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దేశంలో ఖర్చు చేసే ప్రతి పైసాకు కేంద్ర ప్రభుత్వం జవాబుదారీగా ఉందన్నారు. ఏ రాష్ట్రమైనా తమకు ఒక్కటేనన్నారు. ఇటీవల గుజరాత్? గురించి తెరాస నేతలు మాట్లాడుతున్నారన్నారు. దేశం కోసం ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గవర్నర్ గురించి పట్టించుకునే సంప్రదాయం ఈ రాష్ట్రంలో లేదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. జాతరకు వెళ్తే కూడా ప్రొటోకాల్ పాటించని దుస్థితి ఇక్కడ ఉందన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం లేకుండా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ అనే గౌరవం లేకుండా మంత్రులతో తిట్టించారని విమర్శించారు. అనేక ముఖ్యమంత్రులు వచ్చారు.. పోయారని.. కానీ ఇంత దిగజారుడు రాజకీయం ఏ సీఎం చేయలేదన్నారు. అంతకు ముందు బీజేపీ కార్పొరేటర్లకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి క్లాస్ పీకారు. బీజేపీ ఆఫీస్‌లో బీజేపీ కార్పొరేటర్లతో కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. కొత్త భవన నిర్మాణాల జోలికి వెళ్లొద్దని, ఈ విషయంపై తనకు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. సోషల్ మీడియాలో కార్పొరేటర్లు యాక్టివ్‌గా ఉండాలని సూచించారు. స్థానిక సమస్యలపై కార్పొరేటర్లు పోరాటం చేయాలని ఆదేశించారు. కార్పొరేటర్లు కష్టపడి పనిచేయాలన్నారు. హైదరాబాద్‌కు కేంద్రం ఏం చేసిందో ప్రజలకు వివరించాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# ఆర్టీసీలో త్వరలో కారుణ్య నియామకాలు

- **ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం**
- **ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** టీఎస్ ఆర్టీసీలో త్వరలోనే కారుణ్య నియామకాలు చేపడతామని సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాల్లో ఒకరికి త్వరలోనే ఉద్యోగం ఇస్తామని పేర్కొన్నారు. టీఎస్ ఆర్టీసీ పాలక మండలి సమావేశం శనివారం జరిగింది. కారుణ్య నియామకాల కింద సుమారు 12 వందల మందికి ఉద్యోగాలిస్తామని, అతి త్వరలోనే దీనికి సంబంధించిన విధి విధానాలు విడుదల అవుతాయని ఆయన తెలిపారు. ఇక? అతి త్వరలో ఒకవెయ్యి 60 కొత్త బస్సులను కూడా కొనుగోలు చేస్తామని బాజిరెడ్డి ప్రకటించారు. డీజిల్ సెస్, టోల్ సెస్ పెంచే విషయంలోనూ బోర్డు అనుమతి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక జిల్లాల్లో కూడా ఎలక్ట్రిసిటీ బస్సులను ప్రవేశపెడతామని టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రకటించారు. అయితే మొదట సిటీలో ప్రవేశ పెట్టిన తర్వాతే.. జిల్లాలకు పంపుతామని అన్నారు. దీనికి కొన్ని సాంకేతిక అనుమతులు కావాలని, వాటి కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. 1,060 కొత్త బస్సులకు తాము టెండర్ వేశామని తెలిపారు. ఇక? తార్నాకలోని ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మార్చాలని నిర్ణయం తీసుకున్నట్లు సజ్జనార్ వెల్లడించారు.

## తల్లీ కొడుకుల ఆత్మహత్యపై గవర్నర్ ఆరా

### వివరాలును గవర్నర్‌కు అందచేసిన పోలీసులు

**కామారెడ్డి, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని మహారాజా లాడ్జిలో రామాయంపేటకు చెందిన తల్లీ కొడుకులు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై గవర్నర్ తమిళిసై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన నేతలు, పోలీసులు వేధించడం వల్లే ఆత్మహత్య చేసుకున్నారన్న విమర్శలపై గవర్నర్ ఆరా తీశారు. లొంగిపోయిన ఆరుగురు నిందితులపై 216,306,34 సెక్షన్ల కింద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ, పోలీసులు నిర్ధారించిన దర్యాప్తు వివరాలు, రిమాండ్ రిపోర్ట్‌లను గవర్నర్ తమిళిసైకి జిల్లా పోలీస్ శాఖ నివేదించినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఏ7 గా ఉన్న సీఐ నాగార్జున గౌడ్(తుంగతుర్తి)ను పోలీసులు విచారించారు. సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## సమాజంలో పెరుగుతున్న నేరప్రవృత్తి

### హత్యలు, మానభంగాలు షరమామాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** సమజాంలో నేరప్రవృత్తి పెరుగుతోంది.నగలకోసం హత్యలు, ప్రియుడి కోసం భర్తను హత్యచేయడం, అత్యాచారాలు చేయడం పరిపాటిగా మారింది. సమాజంలో భయం కొరవడడమే దీనికి కారణంగా చూడాలి. దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయడన్నది సామెత. నిత్యం గుడికి వస్తూ దేవుడిని నమ్ముకుని..పూజారి ఆశీర్వాదం తసీఉకున్న వారికే దిక్కులేకుండా పోయింది. మనిషిలో రాక్షస ప్రవృత్తి పెరిగిందనడానికి మల్కాజిగిరి సంఘటనే ఉదాహరణ. నమ్మి గుడికి వచ్చిన భక్తురాలిని బంఆరం కోసం దారుణంగా హత్యచేసిన పూజారి మురళిని కఠినంగా శిక్షించాల్సిందే. ఆమె ఒంటిమీద ఉన్న బంగారంపై కన్నేసిన పూజారి చంపేసిన తీరు దారుణం కాక మరోటికాదు. నిత్యం తాను పూజించే గణెళిశుడి గర్భగుడి ముందే.. ఆ మహిళ తలపై రాడ్డుతో బలంగా కొట్టి ప్రాణాలు తీయడం, బంగారం కాజేయడం.. శవాన్ని చెరువులో పారేయడం అంతా ఉన్మాద చర్యకాక మరోటి కాదు. ఆమె మృతదేహాన్ని గుళ్లోనే డ్రమ్ములో మూడురోజులపాటు దాచిపెట్టి.. నిర్భీతిగా పూజలు చేశాడు. దుర్వాసన వస్తుండడంతో శవాన్ని అక్కణ్నుంచి తరలించి సమీపంలోని రైల్వేట్రాక్ వద్ద చెట్లపొదల్లో పడేశాడు. ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి సొమ్ముచేసుకున్నాడు. చివరకు.. నిప్పులాంటి నిజం బయటపడడంతో పోలీసుల చేతికి చిక్కాడు. హైదరాబాద్ మల్కాజిగిరి పీఎస్ పరిధిలోని విష్ణుపురికాలనీలో జరిగిన ఘటనతో ఇప్పుడు గుడికి వెళ్లాలనుకునే వారిని భయాందోళనలకు గురి చేస్తోంది. కాలనీకి చెందిన ఉమాదేవి (57) అనే మహిళ నాలుగు రోజుల క్రితం అదృశ్యమైంది. ఆ తర్వాత ఆమె మృతదేహం బయటపడగా.. పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉమాదేవి రోజూ తమ ఇంటికి సమీపంలోని స్వయంభూ సిద్ధి వినాయక ఆలయానికి, అక్కడికి సమీపంలో ఉన్న శివాలయానికి వెళ్తుండేవారు. రోజూలాగానే ఈ నెల 18న సాయంత్రం గుడికి వెళ్లిన ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె భర్త జీవీఎన్ మూర్తి కాలనీ అంతా వెతికారు. భార్య ఆచూకీ తెలియకపోవడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడు రోజులుగా పోలీసులు వెతికినా ఆచూకీ లభించలేదు. ఎట్టకేలకు గురువారం ఉదయం వినాయకుడి గుడి వెనకాల ఆమె మృతదేహం కనిపించింది. ఉమాదేవి హత్యకు గురైనట్లు గుర్తించిన పోలీసులు.. ఈ మర్డర్ మిస్టరీని ఛేధించేందుకు తీవ్రంగా కృషిచేశారు. ఆమె చెప్పులు 19వ తేదీ ఉదయం దాకా గుడిపక్కనే ఉండడం.. 19, 20 తేదీల్లో ఆ ప్రాంతమంతా వెతికినా కనిపించని ఆమె మృతదేహం గురువారంనాడు గుడి వెనకే కనిపించడంతో ఆలయ అర్చకుడు మురళిని అనుమానించి ఆ దిశగా దర్యాప్తు చేశారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని తమదైనశైలిలో విచారించగా మిస్టరీ వీడింది. ఇకపోతే విజయవాడలో జరిగిన మరోఘటనలో మానిసకవికాలంగురాలిపై ముగ్గురు అత్యాచారానికి ఒడిగట్టారు. నిజంగా ఇఇ కలియుగం కాకపోతే ఇంతటి దారుణ ఘటనలుజరగడం అన్యాయం కాకమరోటి కాదు. ఇలాంటి ఘటనలు నిత్యంజరగుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఓ మహిళ ప్రియుడి మోజులో ప్రేమించిన పెళ్ళిచేసుకున్న భర్తనే కడతేర్చింది.

# తెలంగాణలో రజాకార్ల పాలన సాగుతోంది

- మహిళలు బయటకు రావాలంటేనే భయం
- కుటుంబ సక్షేమ కార్యక్రమాలతో కెసిఆర్ బిజీ
- వంద కిలోమీటర్లు పూర్తి చేసుకున్న బండియాత్ర
- కేక్ కట్ చేసిన పార్టీ కార్యకర్తలు



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** నిజాం కాలంలో రజాకార్లు బయటకు వస్తే.. మహిళలు భయంతో తలుపులు వేసుకునేవాళ్లని, ఇప్పుడు తెలంగాణలో కెసిఆర్ పాలనలో మళ్లీ అదే పరిస్థితి దాపురించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. టీఆర్ఎస్ పాలనలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దోపిడీ చేయని రంగం లేదన్నారు. తెలంగాణ వచ్చింది కేసీఆర్ వల్ల కాదని సుష్మాస్వరాజ్ వల్ల అని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే బీజేపీ ఇస్తుందని సుష్మా పేర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ బిల్లు పెట్టకుంటే బీజేపీ ప్రైవేట్ బిల్లు పెడుతుందని సుష్మా ప్రకటించారన్నారు. బీజేపీ హామీకి భయపడే కాంగ్రెస్ తెలంగాణ బిల్లు పెట్టిందన్నారు. బీజేపీ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బండి సంజయ్ తెలిపారు. ఏర్పడ్డ తెలంగాణలో అనేక హామీలుఇచ్చిన కెసిఆర్ ఇప్పుడు కుటుంబ సంక్షేమ కార్యక్రమాన్ని చూసుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరేమైతే నాకేంటన్న ధోరణిలో తన సంక్షేమం లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలపై మాట్లాడే అర్హత టీఆర్ఎస్కు÷– ఉందా అని ఆయన ప్రశ్నించారు. పెట్రోల్ ధరలపై సీఎం కేసీఆర్, కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో పెట్రోల్ ధరలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్ ధరలు తక్కువగానే ఉన్నాయన్నారు. కేసీఆర్ పోరాట ఫలితంగానే భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాడన్న కేటీఆర్ వ్యాఖ్యలపై బండి సంజయ్ ఎదురుదాడి చేశారు. తాను రాష్ట్రానికి చెందిన పార్టీకి అధ్యక్షుడిని కాదని.. దశాబ్దాల కాలంనాటి జాతీయ పార్టీలో నాయకుడినని చెప్పారు. ప్రజాసంగ్రామయాత్రలో భాగంగా వనపర్తి జిల్లా అమరచింత మండలంలో పాదయాత్ర చేస్తున్న బండి.. శనివారం పదోరోజు కిష్టంపల్లె స్టేజి వద్ద 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నారు. 100 కిలోమీటర్ల పూర్తి చేసుకున్న సందర్భంగా బండి సంజయ్..కేక్ కట్ చేసి.. తన వెంట నడుస్తున్న శ్రేణులకు అభినందనలు తెలిపారు. తెరాసను తోక పార్టీగా పేర్కొన్న.. ఇతర పార్టీలపై ఆధారపడే మనుగడ సాధిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేసీఆర్ తుంగలో తొక్కి.. పేదప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. భాష, యాస పేరుతో ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తున్న కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన సూచించారు.

## మేలో ఐపివోకు వెళ్లనున్న ఎల్ఐసి




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసి ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) మే2న వచ్చే అవకాశాలున్నాయని సమాచారం. ప్రస్తుతం ఈ సంస్థలో ప్రభుత్వం 100 శాతం వాటాలు కలిగి ఉంది. ఇందులో 5 శాతం వాటాలను విక్రయించాలని యోచిస్తోంది. 5 శాతం వాటాలకు సమానమయ్యే 31.6 కోట్ల షేర్లను మార్కెట్ శక్తులకు అప్పగించాలని భావిస్తోంది. సెబీకి సమర్పించిన పత్రాల ప్రకారం మే 12 లోపు ఐపిఒకు వెళ్లడానికి వీలుంది. ఆ తర్వాత వెళ్లాల్సి వస్తే మళ్లీ ఎల్ఐసికి సంబంధించిన త్రైమాసిక ఫలితాలు, వాల్యుయేషన్‌లతో తాజా పత్రాలను దాఖలు చేయాల్సి ఉంటుంది. మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలు వచ్చాక ఆ వివరాలను సెబీకి మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అదే జరిగితే ఐపిఒ ఆగస్టు, సెప్టెంబర్ వరకు వాయిదా పడే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే మే తొలి వారంలోనే ఐపిఒను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని సమాచారం.

## దుబ్బాకలో ప్రోటోకాల్ రగడ

**సిద్ధిపేట, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** దుబ్బాక అభివృద్ధి పనుల్లో ప్రొటోకాల్ రగడ చోటు చేసుకుంది. శిలాఫలకంపై తన పేరుకు ప్రాధాన్యం ఇవ్వనందుకు స్థానిక ఎమ్మెల్యే రఘునందన్ రావు మండిపడ్డారు. దుబ్బాక అభివృద్ధి పనుల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని మండిపడ్డారు. శిలాఫలకంపై తన పేరుకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు.. అర్ధాంతరంగా ప్రోగ్రామ్ రద్దు చేశారు. దుబ్బాకలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేగా పరిస్థితి మారిపోయింది. వీరిద్దరి తీరుతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.

## ఇబ్రహీంపట్నం ఏసీపీ బాలకృష్ణ రెడ్డి సస్పెన్షన్

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం ఏసీపీ బాలకృష్ణ రెడ్డిని సస్పెండ్ చేస్తూ డీజీపీ మహేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రియల్టర్ హత్య కేసులో డబ్బులు తీసుకున్నాడని ఏసీపీ పై ఆరోపణలు రావడంతో డీజీపీ స్పందించారు. గతంలో రాచకొండ సీపీ ఆఫీస్ కు అటాచ్ చేసిన విషయం తెలిసిందే. నేరాలకు పాల్పడే వారితో సంబంధాలు కొనసాగించడంపై డీజీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఏసీపీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## కేంద్ర సహకారం లేకున్నా రాష్ట్ర అభివృద్ధి

### డబుల్ ఇళ్ల ప్రారంభోత్సవంలో మంత్రి ఎర్రబెల్లి



**జనగామ, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** కేంద్రం సహకారం లేకపోయినా సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తున్నారని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్ కృషి ఫలితమే డబుల్ బెడ్రూం ఇండ్లనీ, తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్నాయన్నారు. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లెలో నిర్మించిన 40 డబుల్ బెడ్రూం ఇండ్లను శనివారం ప్రారంభించారు. శిలాఫలకాన్ని ప్రారంభించి, ఇండ్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన మంత్రికి లబ్దిదారులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. గత కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందని, అధికారంలో ఉన్న సమయంలో మంచినీళ్లు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. సిగ్గు లేకుండా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చెరువుల ను బాగు చేసి.. వాటిని నీటితో నింపి పంటలకు ఇస్తున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. అనంతరం మంత్రి పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామ ప్రధాన కూడలిలో అల్లూరి సీతారామ రాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లబ్దిదారులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరాజు పల్లెకు రుణపడి ఉంటానని మంత్రి అన్నారు. గ్రామం తన వెన్నంటి ఉందని, అందుకే విధాలుగా అభివృద్ధి చేస్తున్నానన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు, పంటలకు సాగునీరు ఇచ్చామని.. త్వరలోనే సెంట్రల్ లైటింగ్ వేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జాతీయ అవార్డును పొందిన జిల్లా కలెక్టర్ శివ లింగయ్యను, సింగరాజు పల్లె డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించిన కాంట్రాక్టర్ నరసింహారెడ్డిని మంత్రి సత్కరించారు. ఆ తర్వాత లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ఒత్తిడి తగ్గించే యత్నం

### పదో తరగగతి పరీక్షలు కూల్‌గా రాసేలా చర్యలు

**నిజామాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** వచ్చే నెల 23 నుంచి ప్రభుత్వం పది పరీక్షలు నిర్వహిస్తున్నందున విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్కూల్ స్థాయిలోనే పిల్లను మానసికంగా ఒత్తడికి గురికాకుండా చేస్తున్నారు. రెండేళ్ల తరువాత పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నందున విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలన్న లక్ష్యంతో విద్యార్థులను ముందుగా టెన్షన్ ఫ్రీగా చేస్తున్నారు. పరీక్షల పట్ల భయం తొలగించి ఒత్తిడి లేకుండా రాసేలా చర్యలు చేపడుతున్నారు. ఇకపోతే పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలని నిర్ణయించారు. కాపీయింగ్ నిరోధించేందుకు ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులను నియమించనున్నారు. సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకుండా చర్యలు తీసుకుంటారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. పోలీస్, విద్యుత్, వైద్యశాఖ, విద్యాశాఖతో కలిసి సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధి కారులు అన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు అందుబాటులో ఉండి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించాల న్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన సెంటర్లు హాజరయ్యే విద్యార్థులతో పాటు పరీక్ష నిర్వహణ కోసం నియమించిన అధికారుల వివరాలు ముందే సేకరిస్తున్నారు. త్వరలో జరుగబోయే పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలో వందశాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని జిల్లా విద్యాధికారి కోరారు. పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. అదే విధంగా విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఉపాధ్యాయులు అందించే సలహాలు, సూచనలు పాటించి జిల్లాలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు అర్థమయ్యే విదంగా విద్యబోధనలు అందించాలని కోరారు.

## క్యాన్సర్‌పై అందరూ అవగాహనతో ఉండాలి

### అహారపు అలవాట్లే దెబ్బతీస్తున్నాయన్న కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** పెద్దపేగు క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. క్యాన్సర్‌తో యువత ప్రాణాలు కోల్పోవడం బాధకలిగిస్తున్నది చెప్పారు. మహిళలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో జరిగిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్న పిల్లలకు కూడా పెద్దపేగు క్యాన్సర్ వస్తున్నదని చెప్పారు. పాశ్చాత్య మాయలో పడి ఆహార నియామాలు పాటించడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పర్యావరణ హితం కోసం ప్రభుత్వం పార్కులు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా కేంద్రాల్లో పెద్దపేగు క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. దేశంలోనే హైదరాబాద్ మెడికల్ హబ్‌గా ఉందన్నారు. పెద్దపేగు క్యాన్సర్ వల్ల అనేక మంది చనిపోతున్నారని ఏఐజీ దవాఖాన చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలకు పెద్దపేగు క్యాన్సర్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.

## ఎండలతో అల్లాడుతున్నతిరుమలతిరుపతి

### ఎండవేడిమితో పరుగుతీస్తున్న కొండపై భక్తులు



**తిరుమల, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):**తిరుమలలో క్షేత్రంలో భక్తుల రద్దతీఓ పాటు ఎండలు భగభగమంటున్నాయి. ఎండలనుంచి రక్షనకు భక్తులు చెట్ల కిందకు పరుగులు తీస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగాభానుడు భగభగ మండుతున్నాడు. దీంతో తిరుమల వచ్చే భక్తులు దర్శనం కోసం వేచిచూడడమే గగాకండు ఎండల వేడినుంచి తప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. వేసవి నుంచి ఉపశమనం కల్గించేందుకు టీటీడీ నిత్యం టాంకర్లతో మాడవీధులను తడుపుతున్నా కాసేపటికే ఆవిరవుతున్నాయి. టీటీడీ వేయించిన కూలింగ్ పెయింట్, ఎర్రతివాచీలపై భక్తులు త్వరత్వరగా నడుస్తూ షెడ్లకిందకు చేరుకుంటున్నారు. కొందరు భక్తులు పగలంతా గదులకే పరిమితమ వుతుండగా కొంతమంది ఎండతాపం నుంచి ఉపశమనం పొందడానికి శ్రీవారి పుష్కరిణి, పాపవినాశనం, చక్రతీర్థాల్లో స్నానాలు చేస్తూ గంటల తరబడి గడుపుతున్నారు.ఎటుచూసినా పచ్చదనంతో చల్లటి గాలులు వీస్తూ నిత్యం ఆహ్లాదకరంగా ఉండే కొండపై తాజాగా భానుడి ప్రతాపంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రం కాబట్టి చాలామంది భక్తులు పాదరక్షలు వదిలేసి తిరుగుతుంటారు. అలాంటివారంతా కాలుతున్న నేలపై నడవలేక పరుగులు తీస్తున్నారు. ఉదయం నుంచే ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న భక్తులు ఎండతీవ్రతకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో పలు మండలాల్లో ఎండ వేడిమి గణనీయంగా పెరగనుంది. ప్రత్యేకించి మూడు మండలాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటనున్నాయి. గూడూరు, దక్కిలి, కోట, చిట్టమూరు, సూళ్ళూరుపేట, ఎర్రావారిపాలెం, రేణిగుంట, సత్యవేడు, కేవీబీపురం, చిన్నగొట్టిగల్లు, పాకాల మండలాల్లో 39 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ మండలాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు దాటనుండగా ముఖ్యంగా గూడూరు, కోట, చిట్టమూరు మండలాల్లో 40 డిగ్రీలు దాటనున్నట్లు వాతావరణ పరిశోధన శాఖ వెల్లడించింది. మరోవైపు రెండు రోజులుగా జిల్లాలో వడగాడ్పులేవీ లేకపోయినప్పటికీ పగటి పూట ఉక్కపోత భరించరాని విధంగా వుంటోంది. ఇళ్ళలో ఫ్యాన్లు వేసుకున్నా చెమటలు ఆగడం లేదు. ఇపుడే పరిస్థితి ఇలా వుంటే మే నెలలో ఎండ వేడిమి, ఉక్కపోతలు ఎలా వుంటాయోనని ముఖ్యంగా తిరుపతి నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు.

## శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

### కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, యత్తపు మధుసూదనరావు



**చండూరు, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** చండూరు మండలం తిమ్మారెడ్డిగూడెంలో యాదవుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, విశిష్టఅతిథిగా యత్తపు మధుసూదనరావు హాజరైయ్యారు. ప్రతిష్ట అనంతరం యాదవ సంఘం నాయకులు అతిథులకు శాలువాలతో సత్కరించి భోజన తాంబూలాలతో ఆతిథ్యం అందించారు. ఈ కార్యక్రమంలో పల్లె రవికుమార్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, పల్లె వెంకన్న, దోటి వెంకటేష్, కురుపాటి సుదర్శన్, మాజీ సర్పంచ్ జక్కల శ్రీనివాస్, సర్పంచ్ కొండారెడ్డి వెంకట్ రెడ్డి, మంచుకొండ సంజయ్, అనంత గిరిధర్, అనంత చంద్రశేఖర్, గంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

## గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కృషి చేస్తుంది : పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**కులకచర్ల, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** కులకచర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామంలోని హై స్కూల్ లో "మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్" అను స్వచంద సంస్థ అధ్వర్యంలో కమ్యూనిటీ లర్నింగ్ సెంటర్ ప్రారంభోత్సవం, నూతనంగా నిర్మించిన అదనపు గదులను పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 3 లక్షల విలువగల కంప్యూటర్ టాప్సని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు పేద విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించడం చాలా గొప్ప విషయమని "మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్" ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గ్రామంలో జరిగే విధి నాటకం కరపత్రంను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కుల్కచేర్ల మండల ప్రజాప్రతినిధులు, స్థానిక గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చెప్పుతో కొట్టిన ప్రిన్సిపాల్ !

### నేరేడుగుంటలో అమానుషం, నిలదీసిన కుటుంబ సభ్యులు



**సంగారెడ్డి, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** అందోల్ నియోజకవర్గంలో ఓ విద్యార్థిని ప్రిన్సిపాల్ చెప్పుతో కొట్టిన అమానుష ఘటన సంగారెడ్డి జిల్లాలోని అందోల్ మండలం నేరేడు గుంటలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడు గుంటలోని ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ఒక విద్యార్థి ఒకటోవ తరగతి చదువుతున్నాడు. క్లాసులో అల్లరి చేస్తున్నాడని పరీక్షలు సరిగా రాస్త లేదని విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు చెప్పుతో కొట్టింది. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి కుటుంబ సభ్యులు ప్రధానోపాధ్యాయురాలిని నిలదీశారు. ఈ ఘటనపై అందోల్ మండల ఎంఈఓ, డిఈఓకు విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు

## వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### సిఐటియు అందోల్ మండల కార్యదర్శి విద్యాసాగర్




**సంగారెడ్డి, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** ఐకెపి వివోఏ ల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సిఐటియు ఆందోల్ మండల కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలో వివోఎ లా దీక్ష దిన్ పుస్తక నిర్వహణ తో ఈ రోజు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు ఆందోల్ మండల కార్యదర్శి డప్పు విద్యా సాగర్ పాల్గొని మాట్లాడుతూ. గత 15 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధిలో మహిళా సంఘాల అభివృద్ధికి పాటుపడుతూ వివిధ రకాల సేవలు చేస్తున్న ప్రభుత్వం వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గతంలోనే ముఖ్యమంత్రి తెలంగాణ వస్తే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వ్యవస్థ రద్దు చేస్తానని చెప్పి, అందరిని నమ్మబలికి నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. నెలకు ఐదు వేల రూపాయలు ఇస్తానని చెప్పి మూడు వేల రూపాయలు సరిపెడుతున్నారు. ఇది చాలా దుర్మార్గం తక్షణమే సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని వివోలకు ప్రతినెల రెగ్యులర్గా వేతనాలు వ్యక్తిగత ఖాతా ద్వారా ఇవ్వాలని, వేతనాలు గ్రేడింగ్ తో సంబంధం లేకుండా చెల్లించాలని, అర్హులైన వారందరికి ప్రమోషన్ ఇవ్వాలని, లేనిచో 26 తారీకు నాడు నియోజకవర్గ కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లోవివో ల సంఘం మండలాధ్యక్షులు మల్లయ్య, ఆఫసర్ బాలరాజ్, లక్ష్మి, జయమ్మ, హర్ష, స్వప్న, అశోక్, వీరమణి, సువర్ణ, మానస, విజయ, అప్సర, అలీ, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంతో నిలిచిన పనులు



**మెదక్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** టేక్మాల్ మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తరుచూ ఇంటర్‌నెట్ సమస్యలు తలెత్తుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నుండి ఇంటర్నెట్ పనిచేయకపోవడంతో కంప్యూటర్‌లో చేసే పనులకు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా కుల, నివాస ఆదాయ పత్రాలు, ఇతర పనులపై వచ్చిన బాధితులు గంటల తరబడి పడిగాపులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. సాంకేతిక సమస్యల వల్ల ప్రజలకు ఇబ్బందులు నెలకొంటున్నాయి.

## వేసవి సెలవుల్లో విద్యార్థులంతా జాగ్రత్తగా ఉండాలి




**దోమ, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** మైలారం ప్రాథమికోన్నత పాఠశాలలో 2021 - 2022 వార్షిక ప్రగతి నమోదు పత్రాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులంతా జాగ్రత్తగా ఉండాలని అలాగే చదువుపై దృష్టి పెట్టాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ సర్పంచ్ రాజు నాయక్, యస్ ఏం సి గోవర్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని దిశగా ఎదగాలి

### జిహెచ్ఎం పురందాస్



**దోమ, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** దోమ పరిధిలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జడ్.పి.హెచ్.ఎస్ దోమ పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిహెచ్ఎం పురందాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని అలవర్చుకొని, ఆ దిశ గా ఎదిగేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో యస్ ఏం సి జ్యోతి, మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**దోమ, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** దోమ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది మెటీరియల్ ఉపయోగించుకొని విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ మంజుల విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్‌వోసీ లొల్లి....

## యువకుడి నిండు ప్రాణం తీసింది

### యువకుడి పై ఎస్ఐ దాడి...!

### మనస్తాపంతో యువకుడి ఆత్మహత్యాయత్నం

### స్థానిక ఎస్ఐ, హెూండా షోరూం యజమాని బాధ్యత వహించాలని డిమాండ్



**గణపురం, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** మండల కేంద్రంలో బైక్ ఎన్ వోసీ లొల్లి యువకుడి ప్రాణం తీసింది. పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. నిప్పాని శ్రావణ్ స్థానిక హెూండా బైక్ షోరూం యజమాని మోతుకురి శ్రీనువాస్ వద్ద ఫైనాన్స్ లో ద్విచక్రవాహనం తీసుకున్నాడు. ఫైనాన్స్ మొత్తం చెల్లించి ఎన్ వోసీ తీసుకోవడానికి ఈనెల 10న వెళ్లగా.. ఫెనాల్టీ విషయంలో ఇద్దరు గొడవ పడ్డారు. ఈ క్రమంలో బైక్ షోరూం యజమాని శ్రీనివాస్ శ్రావణ్ ను కొట్టగా.. తనమామను ఎందుకు కొట్టావంటూ పెండ్యాల ప్రశాంత్ ప్రశ్నించాడు. ఈ గొడవపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈనెల 11వ తేదీన ఇంట్లో ఉన్న ప్రశాంత్, శ్రావణ్ ను పోలీసులు స్టేషన్ తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్ కు ప్రశాంతి పై ఎస్ఐ చేయి చేసుకోవడంతో మనస్థాపంచెంది పురుగుల మందు తాగాడు. పురుగుల మందు తాగడం గమనించిన బంధువులు యువకుడిని ములుగు ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లగా. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ కు తరలించారు. హన్మకొండ ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం కన్నుమూశాడు. అయినప్పటికీ 12 రోజులు పాటు హన్మకొండ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందిన ప్రశాంత్ శనివారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు. దీంతో యువకుడి మృతితో కుటుంబంతో పాటు గణపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రశాంత్ మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రశాంత్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక ఎస్సై ని వివరణ కోరగా ప్రశాంత్ మందు సేవించింది బండారుపల్లి ములుగు జిల్లా కావడంతో మాకు ఇంకా ఎలాంటి పిర్యాదు అందలేదు అన్నారు.

## రైతు సంఘర్షణ సభ పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** తెలంగాణ దళిత కాంగ్రెస్ అధ్యక్షుడు నగరి ప్రీతం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సంఘర్షణ సభ పోస్టర్‌ని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేష్ లిలోతీయ ఆవిష్కరించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మే నెల ఆరవ తేదీన వరంగల్‌లో జరిగే రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభ పేరిట జరిగే భారీ బహిరంగ సభకు సంబంధించి గోడ కరపత్రాన్ని శనివారం గాంధీభవన్లో ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర దళిత విభాగం చైర్మన్ కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ పత్తి కుమార్ హైదరాబాద్ చైర్మన్ రమేష్ బాబు, బండల భద్రయ్య, పరికి నర్సింగ్ రావు, చిరంజీవి ,బండి మధుసూదన్, బోయిన సురేష్ ,రాజ్ కుమార్ ,అశోక్ ,రాజేశ్వర్ , మన బ్రహ్మం , శివ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

### కిష్టాపురం గ్రామంలో

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం




**మునుగోడు, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, సర్పంచ్ నందిపాటి రాధా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసి సైదులు మాట్లాడుతూ.. గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన లెజర్ కంటి హాస్పటల్ యాజమాన్యానికి గ్రామంలో 150 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, హాస్పటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా ముగిసిన వార్షిక క్రీడలు : రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్



**మెదక్, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** శనివారం మెదక్ జిల్లా అవుసులపల్లి నూతన పోలీసు గ్రౌండ్‌లో మెదక్ జిల్లా వార్షిక క్రీడా పోటీలు ముగిశాయని జిల్లా ఎస్.పి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్ అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న క్రీడలు శనివారం ఉత్సాహంగా ముగిశాయని, ఈ క్రీడా పోటీల్లో 8 జట్లు పాల్గొన్నాయని, అవి ఏ.ఆర్ జట్టు ,మెదక్ రూరల్ సర్కిల్ జట్టు, మెదక్ పట్టణ జట్టు, జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయ జట్టు, నర్సాపూర్ సర్కిల్ జట్టు, తూప్రాన్ సర్కిల్ జట్టు, రామాయంపేట సర్కిల్ జట్టు, అల్లాదుర్గ్ సర్కిల్ జట్లు పాల్గొంటాయని అన్నారు. ఈ వార్షిక క్రీడా పోటీల్లో బాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, టెన్నికాయిట్, తగ్గఫ్ వార్,లాంగ్ జంప్,100 మీటర్ల పరుగు పందెం లో పోటీలు జరిగాయని అన్నారు. ఈ సందర్భంగా ఎస్.పి రోహిణి మాట్లాడుతూ గెలుపోటములు సహజమని ఓడిన వారు బాధపడకుండా మళ్ళీసారి గెలవాలని అన్నారు. ఆటలో గెలిపోటములు ముఖ్యం కాదని పాటిస్పేషన్ ముఖ్యమని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు



**ములుగు, ఏప్రిల్ 23 (అక్షర వెలుగు):** తాడ్వాయి మండల కేంద్రంలోని కాటాపూర్ గ్రామంలో మాజీ మండల అధ్యక్షురాలు ముంద్రాతి రాజశ్రీ-శ్రీనివాస్ ఏకైక కుమార్తె వివాహమునకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు గోవింద్ నాయక్ యాదిరెడ్డి నేరెళ్ల శంకరన్న భాస్కర్ మోహన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నుశెట్టి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ మండల ఉపాధ్యక్షులు ఆకుల బిక్షపతి మండల నాయకులు పత్తి గోపాల్ మండల మహిళా అధ్యక్షురాలు సోమ నాగమ్మ మండల మహిళా నాయకురాలు శోభారాణి జైపాల్ రెడ్డి తాడ్వాయి ఉపసర్పంచ్ ఇంద్రా రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు కోట సురేష్ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు గడ్డం అరుణ మండల కో ఆప్షన్ దిలావర్ ఖాన్ మాజీ ఎంపిటిసి దానిక నరసింహారావు మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు మాజీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య మాజీ మండల అధ్యక్షుడు ఎనగందుల బాపిరెడ్డి కాక లింగయ్య సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ హనుమంతు ఉప సర్పంచ్ మేడిశెట్టి పుష్ప మల్లయ్య వార్డ్ మెంబర్ ముత్యాల సతీష్ వార్డ్ మెంబర్ సయ్యద్ నజ్మా బీరెల్లి సర్పంచ్ జాజా చంద్రం కాటాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్యనారాయణ గంగారం గ్రామ కమిటీ అధ్యక్షులు యాలం విక్రమ్ దామెరవై గ్రామ కమిటీ బాగే కోటేష్. బీరెల్లి గ్రామ కమిటీ దాయ రోశయ్య అప్పాజీ రతన్ సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి ఎస్సీ సెల్ గ్రామ కమిటీ బందెల సారయ్య మహేశ్వర చారి మైపతి లక్ష్మయ్య బందెల వెంకటేశ్వర్లు ఎండీ రజాక్ ఎండి సాజిద్ ఖాన్ మద్దూరి ఆదినారాయణ మరియు టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com